దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
బుధవారం । 6 । మే । 2026

# అంబేద్కర్ విగ్రహ ధ్వంసం సిగ్గుచేటు దోషులను వెంటనే అరెస్ట్ చేయాలి

## బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్

తొలి సమయం కొత్తగూడ 05 మే 2026




మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సింగారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం అత్యంత నీచమైన చర్య అని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్ తీవ్రంగా ఖండించారు. రాజకీయ కక్షల కోసం మహనీయులను అవమానించడం సిగ్గుచేటని ఆయన ధ్వజ మెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం అంటే ఈ దేశ రాజ్యాంగంపై దాడి చేసినట్లే. రాజ్యాంగ నిర్మాతను అవమానించడం అనేది ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీయడమే" అని అన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులు ఎంతటి వారైనా సరే, పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటన కేవలం ఒక విగ్రహాన్ని అవమానించడం మాత్రమే కాకుండా, దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తిపై దాడిగా భావించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా గంగమ్మ తల్లికి మండల పూజలు





తొలి సమయం పెబ్బేరు మే 5

పెబ్బేరులో కొలువైన శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి ప్రతిష్టాపన జరిగి 41 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా అమ్మవారి ఆలయంలో మంగళవారం మండల పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు మత్స్యకార సహకార సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి ఆలయంలో గణపతి పూజ, నవగ్రహ పూజ, అభిషేకాలు, హోమం, మహా మంగళహారతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పూజ అనంతరం ఆలయ అర్చకులు గురు రాఘవాచార్యులు, నవీనా చార్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులు చింతకాయల కురుమూర్తి, భీముడు, మహేష్, బాలస్వామి, తిరుపతయ్య, కర్రెన్న, మన్యం, శివ,దేవి ప్రసాద్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ పురుషోత్తం గౌరవ పూర్వకంగా కలిసిన టీఎన్జీవో జాక్






తొలి సమయం మహబూబాబాద్ మే 5

జిల్లాకు ఇంచార్జి అడిషనల్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పురుషోత్తంను మరియు మహబూబాబాద్ జిల్లా నూతన విద్యా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఏ. సత్యనారాయణ మూర్తి మహబూబాబాద్ జిల్లా టీఎన్జీవో జాక్ చైర్మన్ మరియు ప్రెసిడెంట్ గౌరవ వడ్డెబోయిన శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ట్రెజరర్ శ్రీ ఎమ్. రోహిత్ , టీఎన్జీవో వైస్ ప్రెసిడెంట్ మరియు స్కూల్ ఎడ్యుకేషన్ ఫోరమ్ ప్రెసిడెంట్ శ్రీ ఎమ్. గణేష్ , మరియు ఏం డి ముజాహిద్ అలీ పాల్గొని, నూతన జిల్లా విద్యాశాఖ అధికారి ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్‌లో టీఎన్జీవో మెంబర్షిప్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.